సంగారెడ్డి మెదక్
గురువారం 17 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:09



## సగర బిడ్డకు ప్రతిభ పురస్కారం

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 16, ప్రజాజ్యోతి:**
హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సగర విద్యార్థులకు రాష్ట్ర సగర సంఘం అధ్యక్షుడు శేఖర్ సగర, మాజీ మంత్రి ఈటల రాజేందర్ చేతుల మీదుగా విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందజేశారు.

వివరాలు 2లో

# హెచ్‌పీ గ్యాస్ వినియోగదారుల అవస్థలు














## - గోదాం వద్ద గంటల తరబడి నిరీక్షణ
## - స్పందన కరవుపై వినియోగదారుల ఆగ్రహం

మెదక్ (ప్రజాజ్యోతి)

మెదక్ పట్టణంలో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ తొలగించిన అనంతరం హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెదక్ పట్టణంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన వినియోగదారులు గ్యాస్ సిలిండర్ల కోసం ఉదయం 8 గంటల నుంచే గోదాం వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.నర్సాపూర్ నుంచి గ్యాస్ సిలిండర్లను తీసుకువచ్చి, కొంతమంది వినియోగదారులకు మాత్రమే సిలిండర్లు అందించి మిగిలిన వారికి అందుబాటులో లేకుండా వెళ్లిపోతున్నారని పలువురు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. దీంతో గంటల తరబడి నిరీక్షించిన ప్రజలు తీవ్ర నిరాశ, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మిగతా 2 లో

# వట్‌పల్లిలో కుక్కల స్వైరవిహారం

## - గుంపులుగా తిరుగుతూ చిన్నారుల వెంటపడుతున్న శునకాలు

## - బడికి పంపాలన్నా.. బయటకు పంపాలన్నా తల్లిదండ్రుల్లో భయం



**వట్‌పల్లి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):**

ఒకటి కాదు.. రెండు కాదు.. గుంపులుగా సంచరిస్తున్న వీధికుక్కలు వట్‌పల్లి గ్రామ ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గ్రామంలోని పలు వీధులు, సందుల్లో పదుల సంఖ్యలో కుక్కలు తిరుగుతూ కనిపిస్తున్నాయి. ఎప్పుడు ఎటువైపు నుంచి వచ్చి దాడి చేస్తాయోనన్న భయంతో ముఖ్యంగా చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. సమస్య రోజురోజుకూ తీవ్రమవుతున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### చిన్నారులు బయటకు రావాలంటే భయమే..

ఉదయం పాఠశాలకు వెళ్లే సమయం, సాయంత్రం పిల్లలు ఆటల కోసం బయటకు వచ్చే సమయంలో కుక్కల గుంపులు రోడ్లపై సంచరిస్తున్నాయి. పిల్లలు కనిపిస్తే వెంటపడటం, మొరుగుతూ భయపెట్టడం, కరవడానికి ప్రయత్నించడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పటికే ఇద్దరు, ముగ్గురు చిన్నారులను కుక్కలు వెంబడించిన ఘటనలు చోటుచేసుకున్నాయని వారు పేర్కొంటున్నారు. దీంతో పిల్లలను ఒంటరిగా బయటకు పంపేందుకు తల్లిదండ్రులు జంకుతున్నారు.

### రాత్రివేళ రోడ్లపైకి రావాలంటేనే జంకు

పగటి వేళల్లోనే కాకుండా రాత్రి సమయంలోనూ వీధికుక్కల బెడద ఎక్కువగా ఉంటోందని స్థానికులు చెబుతున్నారు. ద్విచక్ర వాహనదారులు, కాలినడకన వెళ్లేవారి వెంట కుక్కలు పరుగెత్తడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుంపులుగా చేరి చేసే అరుపులతో రాత్రివేళల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని మహిళలు వాపోతున్నారు.

### ఫిర్యాదులు చేసినా.. చర్యలు ఏవీ?

కుక్కల బెడదపై పలుమార్లు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారానికి చర్యలు కనిపించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సమస్యను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి ప్రమాదకరంగా మారిన ప్రాంతాలను గుర్తించాలని కోరుతున్నారు. వీధికుక్కల నియంత్రణకు నిబంధనల ప్రకారం జంతు జనాభా నియంత్రణ కార్యక్రమం (ఏబీసీ) చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. కుక్కలకు టీకాలు, జనన నియంత్రణ చర్యలు చేపట్టడంతో పాటు గ్రామంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచాలని కోరుతున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, నివాస ప్రాంతాల పరిసరాల్లో ప్రత్యేక చర్యలు




చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# హెచ్‌పీ గ్యాస్ వినియోగదారుల అవస్థలు

మొదటిపేజీ తరువాయి







అంతేకాకుండా గ్యాస్ లీకేజీ లేదా సిలిండర్‌కు సంబంధించి ఏదైనా సమస్య తలెత్తినప్పుడు వెంటనే స్పందించే బాధ్యతాయుతమైన సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని వినియోగదారులు పేర్కొంటున్నారు. సిలిండర్లలో గ్యాస్ పరిమాణం కూడా తక్కువగా వస్తోందని కొందరు వినియోగదారులు ఆరోపించారు. మరోవైపు గోదాం వద్ద స్వయంగా గ్యాస్ సిలిండర్ తీసుకున్నప్పటికీ డోర్ డెలివరీ చార్జీలు వసూలు చేస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తూ, దీనిపై అధికారులు సమగ్రంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టు మహ్మద్ యూసుఫ్ అలీ బుధవారం హెచ్‌పీ గ్యాస్ గోదామును సందర్శించి అక్కడి వినియోగదారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం విషయాన్ని ఆర్డీవో రమాదేవి, జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన అధికారులు హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, గ్యాస్ సరఫరా, డోర్ డెలివరీ చార్జీలు, సిలిండర్లలో గ్యాస్ పరిమాణం, అత్యవసర సమయాల్లో స్పందించే వ్యవస్థపై అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.



# సగర బిడ్డకు ప్రతిభ పురస్కారం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని మంగల్‌పేటకు చెందిన నర్వ పండరి సగర కుమారుడు అక్షయ్ కుమార్ సగర పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రతిభ పురస్కారం అందుకున్నారు. ఆయన పదో తరగతిలో మొత్తం 600 మార్కులకు 526 మార్కులు సాధించారు. అక్షయ్ కుమార్ సగర ప్రతిభను అభినందిస్తూ సంగారెడ్డి జిల్లా సగర సంఘం బాధ్యులు అంజయ్య సగర, మురళీకృష్ణ సగర, వెంకటయ్య, తుక్కన్న, లక్ష్మణ్ సగర, రాజు సగర, శంకర్, ప్రశాంత్, రాజు, వెంకటేష్ సగరతో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు అభినందనలు తెలిపారు.



# గిరిజనుల రిజర్వేషన్లు 10 శాతానికి పెంచింది కేసీఆరే

## - తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

## - సెప్టెంబర్ 17న ప్రతి తండాలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేయాలి

## - మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి







**మెదక్ (ప్రజాజ్యోతి)**

గిరిజనుల రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణలో కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని గుర్తుచేస్తూ సెప్టెంబర్ 17న మెదక్ జిల్లాలో ప్రతి తండాలో కేసీఆర్‌కు క్షీరాభిషేకం నిర్వహించాలని పిలుపునిచ్చారు.బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం గిరిజనుల జనాభాకు అనుగుణంగా ఎస్టీ రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచేందుకు కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. గిరిజనుల స్వయం పాలన కోసం తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కూడా కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు.గిరిజనుల విద్యా, సామాజిక అభివృద్ధి కోసం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారని తెలిపారు. గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించేలా చర్యలు చేపట్టారని గుర్తుచేశారు.గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. 10 శాతం రిజర్వేషన్ కారణంగా గిరిజన విద్యార్థులకు విద్యా రంగంలో ప్రయోజనం కలుగుతోందని, వైద్య విద్యలో ఏటా విద్యార్థులకు సీట్లు లభిస్తున్నాయని తెలిపారు. గిరిజనుల హక్కులు, సంక్షేమం కోసం కేసీఆర్ చేసిన కృషిని గుర్తుచేసుకునేందుకే సెప్టెంబర్ 17న ప్రతి తండాలో క్షీరాభిషేకం నిర్వహించాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 500 జనాభా ఉన్న తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులకే సర్పంచులుగా అవకాశం కల్పించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. తండాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి రోడ్లు, తాగునీరు, ఇతర మౌలిక వసతులు కల్పించారని తెలిపారు.తండాలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, 24 గంటల విద్యుత్, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలను అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. రోడ్లు లేని పలు తండాలకు రహదారులు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించారని పేర్కొన్నారు.మెదక్ పట్టణంలో బంజారా భవన్ నిర్మాణానికి ఒక ఎకరం స్థలం కేటాయించామని గుర్తు చేశారు. నిధులు కూడా మంజూరు చేసినప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని ఆరోపించారు. గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించేలా నిర్ణయం తీసుకున్నది కూడా కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. కేసీఆర్ హయాంలో తండాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని, మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ,ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ఇది ప్రజా పాలన కాదని, కాంగ్రెస్ నాయకుల పాలనగా మారిందని ఆరోపించారు. ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గిరిజనుల హక్కులు, సంక్షేమాన్ని విస్మరిస్తోందని విమర్శించారు. గిరిజనుల అభివృద్ధికి కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించడం లేదని ఆరోపించారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని డిమాండ్ చేశారు.అనంతరరం సుల్తాన్‌పూర్ తండా సర్పంచ్ రమేష్, గిరిజన నాయకులు శ్రీను నాయక్, రంజిత్ నాయక్, ధన్ సింగ్ లు మాట్లాడుతూ.. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజనులకు స్వయం పాలన కల్పించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందనిఅన్నారు. గిరిజనుల రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచి వారి హక్కులకు గుర్తింపు కల్పించారని తెలిపారు.కేసీఆర్ హయాంలో తండాలకు పంచాయతీ హోదా కల్పించడంతో పాటు రోడ్లు, ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సౌకర్యం కల్పించారని గుర్తుచేశారు. కాంగ్రెస్




ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన తండాల్లో సమస్యలు మళ్లీ మొదలయ్యాయని ఆరోపించారు.మెదక్ పట్టణంలో బంజారా భవన్ నిర్మాణానికి ఒక ఎకరం స్థలం కేటాయించి, నిధులు మంజూరు చేసినప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు రద్దు చేసిందని ఆరోపించారు.గిరిజనుల సంక్షేమం, అభివృద్ధిని ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. తండాలకు గతంలో కల్పించిన మౌలిక వసతులను కొనసాగించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17న మెదక్ జిల్లాలోని అన్ని తండాల్లో బిఆర్ఎస్ జెండాలు ఎగురవేసి, కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్,జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, మెదక్ హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు యం అంజ గౌడ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా. నరేందర్, నాయకులు గడ్డమీద కృష్ణ గౌడ్,ప్రభు రెడ్డి,ఆర్కే శ్రీనివాస్,సాప సాయిలు, మార్గం. ఆంజనేయులు, శ్రీహరి, ప్రభాకర్, మంగ్యా,ఫుల్ సింగ్, ధన్ సింగ్,పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ ఆఫీస్ గణనాథుని వద్ద అన్న ప్రసాద వితరణ





**మెదక్ (ప్రజాజ్యోతి)**

మెదక్ జిల్లా ఎస్పీ ఆఫీసులో ఏర్పాటు చేసిన మట్టి గణపతి పూజ అనంతరం ఎస్పీ శ్రీనివాస్ రావుకు ఘన సన్మానం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది.జిల్లా పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్పీ శ్రీనివాస్ రావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమంలో పోలీస్ అధికారులు, అసోసియేషన్ సభ్యులు మరియు జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొని, విచ్చేసిన వారికి అన్నప్రసాదాన్ని అందజేశారు.గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు, సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ అన్నదానాన్ని ఏర్పాటు చేసినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు సిబ్బంది మధ్య ఐక్యతను పెంపొందించి, సేవాభావాన్ని చాటుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అంతోళ్ల అభిలాష్, వైస్ ప్రెసిడెంట్ సందీప్ రెడ్డి, ఆర్ఐ శైలేందర్, జనరల్ సెక్రటరీ నరేష్, ట్రెజరర్ విజయ్, మరియు కమిటీ సభ్యులు గంగామణి, విజయ్, బాలలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్‌కు మెదక్ ఆర్టీసీ కార్మికుల తరలింపు

## - డిమాండ్ల సాధన కోసం భారీగా బయలుదేరిన కార్మికులు, యూనియన్ నాయకులు

**మెదక్ (ప్రజాజ్యోతి)**

తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అశ్వత్థామరెడ్డి పిలుపు మేరకు నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి మెదక్ ఆర్టీసీ డిపో నుంచి కార్మికులు, యూనియన్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. డిపో నుంచి సుమారు 100 మందికి పైగా కార్మికులు, యూనియన్ నాయకులు కార్యక్రమానికి బయలుదేరారు. హైదరాబాద్‌లో నిర్వహించే భారీ సభలో ఆర్టీసీ ఉద్యోగులకు సంబంధించిన సమస్యలు, డిమాండ్లపై చర్చించనున్నట్లు నాయకులు తెలిపారు. ముఖ్యంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు, భవిష్యత్‌లో కార్మికుల ప్రయోజనాల కోసం చేపట్టాల్సిన కార్యాచరణ వంటి అంశాలపై సభలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిపో కమిటీ అధ్యక్షులు, యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. డిపో కమిటీ అధ్యక్షుడు కోత్తరాజు, మహిళా విభాగం నాయకులు, యూనియన్



ప్రతినిధులు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల సమస్యలు, హక్కులు, భవిష్యత్ ప్రయోజనాల కోసం యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు.

# బాధిత కుటుంబానికి చేనేత సహకార సంఘం ఆర్థిక సహాయం

**మెదక్ (ప్రజాజ్యోతి)**

పాపన్నపేట మండల కేంద్రం లో రాత్రి అకాల మరణం చెందిన బద్దాపురం రాములు కుటుంబాన్ని చేనేత సహకార సంఘం ప్రతినిధులు, పద్మశాలి కులస్థులు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం, రాములు అంత్యక్రియల నిర్వహణ నిమిత్తం రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన చేనేత సహకార సంఘం సభ్యులకు మృతుడి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు వళ్లందేశీ శ్రీనివాస్, నాయకులు కల్లేటి సంగమేశ్వర్, కొడపాక శివశంకర్, బద్దాపురం సంగమేశ్వర, పల్లె సంగమేశ్వర, పల్లె రాజు, కల్లేటి యుగంధర్, పడిగే కిష్టయ్య మృతుని కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.



# జహీరాబాద్ డివిజన్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ గా డాక్టర్ సీతరామరాజు నియామకం

**జహీరాబాద్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి న్యూస్)**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ (ఎవజూబ్ఎ ఐవీ & ఈూ ) గా డాక్టర్ జె.సీతా రామరాజు నియమితు లయ్యారు. ఈ మేరకు జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ లలితా దేవి వద్ద రిపోర్ట్ చేయడం జరిగింది. ఇంతకు ముందు మొగుడంపల్లి మండల కేంద్రంలో, నారాయణ్ ఖేడ్ లలో వైద్యాధికారిగా విధులు నిర్వర్తించి, మంచిర్యాలకు ప్రమోషన్ పై బదిలీ అయ్యారు .ప్రస్తుతం అక్కడి నుండి జహీరాబాద్ డివిజన్ కు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ గా బదిలీ పై నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా జె. సీతా రామరాజు మాట్లాడుతూ... తన పరిధి లోని ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల్లో వైద్య సిబ్బంది హాజరు పై ద్రుష్టిపెడతానని,మందుల కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటా మని, వైద్య సేవల నిర్వహణ పై క్రమం తప్పకుండా పర్యవేక్షస్తానని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన లక్ష్య మని, ప్రజలకు అందుబాటు లో ఉంటానని తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చెప్పడతామని అన్నారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ గా నియమితు లైన డాక్టర్ సీతారామ రాజు ను అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# బీజేపీ ఆధ్వర్యంలో 'తెలంగాణ విమోచన దినోత్సవం, సేవా సంకల్ప్ అభియాన్'







**మెదక్ (ప్రజాజ్యోతి)**

భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాళ్దాస్ రాధా మల్లేష్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఈరోజు బీజేపీ మెదక్ జిల్లా కార్యాలయంలో "తెలంగాణ విమోచన దినోత్సవం" మరియు "సేవా సంకల్ప్ అభియాన్" కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

**ముఖ్యాంశాలు:**

తెలంగాణ విమోచన దినోత్సవం: సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు చేపట్టిన 'ఆపరేషన్ పోలో' ఫలితంగానే మనకు నేడు తెలంగాణ విమోచనం సిద్ధించిందని, అందుకే ఈ రోజును అందరూ గొప్పగా జరుపుకోవాలని ఎంపీ రఘునందన్ రావు గారు పిలుపునిచ్చారు. సేవా సంకల్ప్ అభియాన్: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు 9 రకాల సేవా కార్యక్రమాలను చేపట్టాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు. ముఖ్య లక్ష్యం: ప్రజాసేవ, సంక్షేమ పథకాలు, ప్రజల భాగస్వామ్యం మరియు సామాజిక బాధ్యతలను "వికసిత్ భారత్-2047" సంకల్పంతో అనుసంధానించడమే ఈ అభియాన్ యొక్క ప్రధాన ఉద్దేశం.

**చేపట్టే కార్యక్రమాలు:**

- ఆశీర్వాదాల దీపం
- 25 కోట్ల పిల్లల కలలు
- నమో సేవా గాథ
- అంగన్వాడీ ఉత్సవాలు
- మార్పు కథ
- వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర
- సేవా జ్యోతి యాత్ర
- సేవలో నా భాగస్వామ్యం
- నదీతీరాల అభివృద్ధి & సేవా సేతు అభియాన్

ఈ కార్యక్రమాలన్నింటినీ ప్రజా భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని నాయకులు కోరారు.

ఈ సమావేశంలోపాల్గొన్న నాయకులు:

జిల్లా పదాధికారులు, మండల, పట్టణ అధ్యక్షులు, సర్పంచులు, కౌన్సిలర్లు, వివిధ మోర్చాల అధ్యక్షులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తి పారవశ్యంలో మెదక్ పట్టణం అంగరంగ వైభవంగా గణేష్ ఉత్సవాలు

**మెదక్ (ప్రజాజ్యోతి)**

మెదక్ పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ జరుగుతున్నాయి. పట్టణంలోని 32 వార్డులలో వివిధ రూపాలలో కొలువుదీరిన గణనాథులు, ఆధ్యాత్మిక శోభతో భక్తులకు దర్శనమిస్తున్నారు.ప్రతి వార్డులోని బస్తీవాసులు, కుల సంఘాల నాయకులు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు మండపాలను విద్యుత్ దీపాల కాంతులతో శోభాయమానంగా అలంకరించారు.












## ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణలు

సాంస్కృతిక కార్యక్రమాలు: గణనాథుల సన్నిధిలో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూనే, కోలాటాలు, నృత్యాలు, భజన కార్యక్రమాలు మరియు ఆటల పోటీలతో ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుకుంటున్నారు.ప్రసాదాల వితరణ: మండపాల వద్ద భక్తుల కోసం రోజూ రకరకాల ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వాహకులు ఎంతో ఉత్సాహంగా చేపడుతున్నారు.శాఖల పర్యవేక్షణ: పట్టణంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు శాఖ, మున్సిపల్ శాఖ మరియు ఫైర్ డిపార్ట్‌మెంట్ అధికారుల పర్యవేక్షణలో మెదక్ నగరంలో ప్రశాంతమైన, సుందరమైన వాతావరణం నెలకొంది.విద్యుత్ కాంతుల నడుమ, భక్తి పాటల మైకుల హోరుతో మెదక్ పట్టణమంతా ప్రస్తుతం ఆధ్యాత్మిక వాతావరణంలో శోభాయమానంగా వెలిగిపోతోంది.

### కొలిగడ్డలో బొజ్జ గణపయ్యను దర్శించుకున్న మెదక్ పోలీసు అధికారులు









# గణనాథుని సన్నిధిలో భక్తి స్వరాలు

## - సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో భజనలు





**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :**

సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక భజన కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. రెండో రోజు ఉత్సవాల్లో భాగంగా వినాయకుని సన్నిధిలో నిర్వహించిన భజన కార్యక్రమంతో పట్టణంలోని మంజీరా నగర్ మెయిన్ రోడు భక్తిమయంగా మారింది. సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథునికి నైవేద్యం సమర్పించిన కమిటీ సభ్యులు అనంతరం భవాని భజన మండలి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో స్వామివారిని కొలిచారు. గణపతి నామస్మరణతో మార్మోగగా, భక్తులు ఆధ్యాత్మిక భావనలో మునిగిపోయారు. చిన్నారులు, యువత, మహిళలు ఉత్సాహంగా భజన కార్యక్రమంలో పాల్గొని గణనాథుని కృపకు పాత్రులయ్యారు. భక్తి, సంప్రదాయాలకు ప్రతీకగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు ప్రతి రోజూ ప్రత్యేక కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ భజన కళాకారులు శాంతి కుమార్, శ్రీశైలం, నర్సింలు, మహేష్, కమిటీ సభ్యులు మాణిక్ ప్రభు, దత్తాత్రి, సాయినాథ్, శ్రీశైలం, పెంటయ్య, సురేష్, ఆంజనేయులు, రాము, శేఖర్, రమేష్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# పార్ట్‌టైమ్ టీచర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

## - ఈ నెల 18లోగా దరఖాస్తులు సమర్పించాలి

## - 19న డెమో, ఇంటర్వ్యూలు- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:-**

సంగారెడ్డి జిల్లా పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలు/కళాశాలల్లో 202627 విద్యా సంవత్సరానికి తాత్కాలిక ప్రాతిపదికన పార్ట్‌టైమ్ టీచర్లను నియమించేందుకు అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 18వ తేదీ సాయంత్రం 4:00 గంటలలోగా చిట్కుల్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సమర్పించాలని సూచించారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 19వ తేదీ ఉదయం 10:00 గంటలకు తమ విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు పాస్‌పోర్ట్ సైజు తాజా ఫొటోలతో చిట్కుల్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించే డెమో మరియు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు.ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.కొత్తగా దరఖాస్తు చేసుకునే అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.మరిన్ని వివరాల కోసం జిల్లా సమన్వయ



అధికారి, టిజిఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్, చిట్కుల్ ను 9704550253, 9640382248 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# బై బై ' గణేశా

**జిన్నారం(ప్రజాజ్యోతి)**



మండల కేంద్రమైన జిన్నారంలో గల స్థానిక ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్లో ప్రతిభ ఎకో ఫ్రెండ్లీ గణేశా నిమజ్జనం ఉత్సవం బుధవారం విద్యార్థుల ప్రత్యేక పూజ కార్యక్రమాలతో ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ నేతృత్వంలో కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణహితాన్ని కాంక్షిస్తూ పాఠశాలలో ప్రతిభ ఎకో ఫ్రెండ్లీ గణేశా ను ఏర్పాటుచేసి ఉత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. పండుగలు సంస్కృతికి ఐక్యతకు నిదర్శనాలు అన్నారు ఈ సందర్భంగా బై బై ఎకో ఫ్రెండ్లీ గణేశా, గణపతి బప్పా మోరియా అగలే బరస్కు జల్దియా, గణేష్ మహారాజ్ కి జై అంటూ విద్యార్థులు ఆడుతూ పాడుతూ గణపతి నిమజ్జనం ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి స్థానిక అక్కమ్మ చెరువులో బాయ్ బాయ్ ప్రతిభ ఎకో ఫ్రెండ్లీ గణేశ అంటూ విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సారా శ్రీనివాస్ ఉపాధ్యాయ విద్యార్థి బృందం పాల్గొన్నారు.

# శివపార్వతుల కల్యాణానికి ఆహ్వానం

**అమీన్‌పూర్(ప్రజాజ్యోతి)**

కిష్టారెడ్డిపేట్ పరిధిలోని రెయిన్ భో మెడల్స్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం ఆవరణలో శుక్రవారం నిర్వహించనున్న శివపార్వతుల కల్యాణ మహోత్సవానికి అమీన్‌పూర్ బీజేపీ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్‌ను కాలనీ సొసైటీ నాయకులు ఆహ్వానించి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ.. సనాతన ధర్మం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు మూలాధారమన్నారు. శివపార్వతుల కల్యాణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిభావాన్ని, ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడంతోపాటు సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు దోహదపడతాయన్నారు. అన్నదాన కార్యక్రమాలు సేవాభావం, సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. కిష్టారెడ్డిపేట్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో కాలనీ సొసైటీ నాయకులు, ప్రతినిధులు, బీజేపీ నాయకులు, యువ నాయకులు పాల్గొన్నారు.



# ఆదర్శ రైతుకు సన్మానం

**హత్నూర 16 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)**

మండల పరిధిలోని బోరుపట్ల గ్రామంలో బుధవారం నాడు శ్రీ భగవాన్ బలరాముని జయంతిని పురస్కరించుకుని సంగారెడ్డిలో భారతీయ కిసాన్ సంఘ్ అధ్యక్షుడు నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో రైతు దినోత్సవం జరిగింది.ఈ సందర్భంగా హత్నూర మండలంలోని బోర్పట్ల గ్రామానికి చెందిన ఆదర్శ రైతు విఠల్ రెడ్డికి, మరియు నస్తీపూర్ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త వెంకట్ రెడ్డికి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షుడు బి.నర్సింహారెడ్డి మాట్లాడుతు గురువారం రోజున కాసాల గ్రామంలో ఇప్పటికీ కూడా ఎద్దులతో వ్యవసాయం చేస్తున్న రైతులకు శ్రీ భగవాన్ బలరాముని చిత్రపటం ఇస్తూ సన్మానం చేస్తామన్నారు.అదే విధంగా రైతులను ఏకం చేయడానికి ఈ వారం రోజుల పాటు వివిధ గ్రామాల్లో శ్రీ భగవాన్ బలరాముని జయంతి వేడుకలు చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ కాసాల గ్రామ అధ్యక్షుడు మురళీధర్, ఉపాధ్యక్షులు కొల్కూరినర్సింహా రెడ్డి,ప్రధాన కార్యదర్శి గంగారం,మల్లారెడ్డి,మోనోమర్ రెడ్డి,విఠల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సాంకేతికతపై పట్టు సాధించాలి

## - గీతం విద్యార్థులకు డాక్టర్ ఫణీంద్రబాబు బొబ్బా సూచన







**పటాన్ చెరు(ప్రజాజ్యోతి)**

బ్యాటరీల అధునాతన సాంకేతికతలపై విద్యార్థులు పట్టు సాధించి, ఇంటెలిజెంట్ బ్యాటరీ పరిజ్ఞానంతో వర్తమాన అవసరాలను అర్థం చేసుకుంటూ భవిష్యత్ సవాళ్లను అంచనా వేయాలని స్మార్ట్ ఎకో ఎలక్ట్రిక్ డ్రైవ్స్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ డాక్టర్ ఫణీంద్రబాబు బొబ్బా సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్‌లోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'బ్యాటరీ ఆరోగ్య పర్యవేక్షణ, పునర్వినియోగంలో ఏఐ, ఎంఎల్ వినియోగం'పై బుధవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు.బ్యాటరీ ఆరోగ్య పర్యవేక్షణ, ఆరోగ్య స్థితి, మిగిలిన ఉపయోగకర జీవితం, ముందస్తు నిర్వహణ, పునర్వినియోగం వంటి అంశాలను ఆయన వివరించారు. వోల్టేజ్, కరెంట్, ఉష్ణోగ్రత, ఛార్జింగ్‌డిశ్చార్జింగ్ సరళులను ఏఐ, మెషిన్ లెర్నింగ్ ద్వారా విశ్లేషించడం వల్ల బ్యాటరీ పనితీరు, భద్రతను మెరుగుపరచడంతోపాటు లోపాలను ముందుగానే గుర్తించ వచ్చన్నారు. బ్యాటరీల గుర్తింపు, వర్గీకరణ, పదార్థాల పునరుద్ధరణలోనూ ఏఐ వినియోగంపై వివరించారు. అనంతరం విద్యార్థుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు.ఈ సందర్భంగా ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ప్రశాంత ఆర్. ముడిమేల సమక్షంలో స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి డాక్టర్ బొబ్బాను సత్కరించారు. కార్యక్రమాన్ని డాక్టర్ జి. శ్రీనివాస్, డాక్టర్ పి.వి. రామకృష్ణ సమన్వయం చేశారు.

**ప్రతిభను చాటేందుకు వేదిక**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ ప్రాంగణంలో బోధనేతర సిబ్బంది సాంస్కృతిక ఉత్సవం2026 ఉత్సాహంగా జరిగింది. విద్యాపరమైన ఆవిష్కరణ, పురోగతి కేంద్రం (సీఏఐఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు ప్రారంభించారు. ఉద్యోగులు తమలోని ప్రతిభను వెలికితీసి, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. సిబ్బంది వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబరిచిన వారికి జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం సిబ్బందిలో భాగస్వామ్యం, సహకారం, స్నేహభావాన్ని పెంపొందించేందుకు దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు.

## బైండ్ల విట్టల్ మృతి బాధాకరం.. కుటుంబ సభ్యులకు మాజీ జడ్పీటీసీ పరామర్శ

**కల్హేర్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):**

సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు బైండ్ల మల్లయ్య తమ్ముడు బైండ్ల విట్టల్ మృతి చెందడం పట్ల కల్హేర్ మండల మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విట్టల్ మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోవడం బాధాకరమన్నారు.ఈ సందర్భంగా కృష్ణాపూర్‌లోని మృతుడి కుటుంబాన్ని నరసింహారెడ్డి పరామర్శించి, కుటుంబ సభ్యులను ఆప్యాయంగా ఓదార్చారు. కష్ట సమయంలో మనోధైర్యంతో ఉండాలని, విట్టల్ మృతి కుటుంబానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి బాధలో తాను కూడా భాగస్వామినని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నర్వ మోహన్ సాగర్, గుమ్మడి శ్రీరాములు, కుమ్మరి సాయిలు, మీద్యాల లక్ష్మయ్యతో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు తదితరులు పాల్గొని మృతుడికి సంతాపం తెలిపారు.



## ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు

### - తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్‌కు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి.

### - పనులు ప్రారంభించని కాంట్రాక్టర్ లను బ్లాక్‌లిస్టులో పెట్టండి.

### - ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి





**పటాన్‌చెరు(ప్రజాజ్యోతి)**

ప్రజలకు అత్యవసరమైన తాగునీరు, విద్యుత్, పారిశుధ్య సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించకుండా నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని సూచించారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో అమీన్ పూర్,పటాన్‌చెరు మున్సిపాలిటీల అధికారులు, విద్యుత్, నీటిపారుదల, టౌన్ ప్లానింగ్, క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలల శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో అమీన్ పూర్, పటాన్‌చెరు సర్కిళ్ల పరిధిలో రూ.345 కోట్లతో క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కిష్టారెడ్డిపేట్, అమీన్ పూర్, తెల్లాపూర్‌లో పనులు ప్రారంభమయ్యాయని, ప్రాథమిక విద్య నుంచి ఇంటర్మీడియట్ వరకు ఆధునిక వసతులతో పాఠశాలలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు.వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విద్యుత్ సరఫరాలో లో-వోల్టేజ్ సమస్యలు రాకుండా నూతన సబ్‌స్టేషన్ లు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అక్టోబర్ మొదటి వారంలో పోచారం, లక్డారం సబ్‌స్టేషన్ లు ప్రారంభించనున్నట్లు తెలిపారు. శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇస్నాపూర్, ఇంద్రేశం, గడ్డపోతారం, గుమ్మడిదల, జిన్నారం మున్సిపాలిటీల్లో రూ.75 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. పనులు ప్రారంభించని కాంట్రాక్టర్ లపై చర్యలు తీసుకోవడంతోపాటు అవసరమైతే బ్లాక్‌లిస్టులో పెట్టాలని ఆదేశించారు. నందిగామలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తే నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా లక్ష్యం

## - నీలం మధు ముదిరాజ్ - దేశ ఐక్యత కోసం కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు సుదీర్ఘ పాదయాత్ర చేపట్టడం అభినందనీయం

**పటాన్ చెరు(ప్రజాజ్యోతి)**





భారతదేశం కోసం ఎన్నో త్యాగాలు చేసి ప్రజా సమస్యలపై నిరంతరం పాటుపడుతున్న గాంధీ కుటుంబం వారసుడు రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేయడమే లక్ష్యంగా పాదయాత్ర చేపట్టడం గొప్ప విషయమని,ప్రతి కార్యకర్త రాహుల్ ను ప్రధాని చేసేందుకు కృషి చేయాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు.దేశ ఐక్యత, సామాజిక న్యాయం, అభివృద్ధి లక్ష్యంగా కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు కొనసాగుతున్న జాతీయ పాదయాత్ర బుధవారం పటాన్ చెరు నియోజకవర్గానికి చేరుకుంది. ప్రకాశం జిల్లాకు చెందిన న్యాయవాది, సామాజిక కార్యకర్త కాటూరి వెంకటేశ్వర్ లు, ఆధ్వర్యంలో కొనసాగుతున్న పాదయాత్రకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముత్తంగి రింగ్ రోడ్ వద్ద ఘన స్వాగతం పలికారు అక్కడి నుంచి ముత్తంగి డివిజన్ పరిధిలోని పీఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కాటూరి వెంకటేశ్వర్ ను శాలువాతో సత్కరించి అభినందించారు.కాటూరి వెంకటేశ్వర్ లు గత జూన్ 19న కన్యాకుమారి నుంచి తన పాదయాత్రను ప్రారంభించారు. తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల మీదుగా ఇప్పటివరకు 1,500 కిలోమీటర్లకు పైగా కాలినడకన ప్రయాణించి తెలంగాణలోని పటాన్ చెరు నియోజకవర్గానికి చేరుకున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలను కలుసుకుంటూ వారి సమస్యలు, అభిప్రాయాలు, ఆకాంక్షలను తెలుసుకుంటూ యాత్రను కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకు ప్రజల ఆకాంక్షలకు అనుగుణమైన నాయకత్వం అవసరమని అన్నారు. ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం, అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగడం ప్రజాస్వామ్యానికి ఎంతో ముఖ్యమని అన్నారు.దేశంలో యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు భరోసా, మహిళలకు సమాన అవకాశాలు, పేదలకు సామాజిక భద్రత, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించాలనే ఆలోచనలతో ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సోదరభావం, సామాజిక న్యాయం కోసం ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు వేల కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించడం సాధారణ విషయం కాదని, ప్రజల సమస్యలను తెలుసుకోవాలనే సంకల్పంతో ఇంత సుదీర్ఘ ప్రయాణాన్ని చేపట్టిన కాటూరి వెంకటేశ్వర్లును అభినందిస్తున్నామన్నారు. ఎండ, వర్షం, అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ పాదయాత్రను కొనసాగించడం గొప్ప విషయమని కొనియాడారు.దేశంలోని అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొల్కురి నర్సింహారెడ్డి, కౌన్సిలర్స్ గోపాల్ రెడ్డి, దస్తగిరి, మన్నే రాఘవేంద్ర, సంపత్ రెడ్డి, నారాయణదాసు, మణికంఠ, సందీప్ గౌడ్, మాజీ సర్పంచులు రాజి రెడ్డి, సుంకరి రవీందర్, జగన్, సీనియర్ నాయకులు ముత్తంగి అశోక్, మధు పంతులు, గడ్డ యాదయ్య, షాపురం నరసింహారెడ్డి, రుద్రారం లక్ష్మారెడ్డి , దండోరా నర్సింహ, గోపాలకృష్ణ, లక్దారం లక్ష్మ రెడ్డి, సంజీవ, సందీప్ యాదవ్, మైలారం శ్రీను, పాండు, శంకర్, ప్రకాష్ రాథోడ్, ప్రవీణ్, రంజిత్, రాజ్ గోపాల్,కాంగ్రెస్ నాయకులు శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు..

# ఆరోగ్యంపై శ్రద్ధ.. విద్యలో ప్రగతి

- బాలికలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి: డాక్టర్ జెబా షహమీన్
- బాల్య వివాహాలకు చెక్.. సైబర్ నేరాలపై అప్రమత్తం
- బాలికలకు అవగాహన కల్పించిన అధికారి. పి. నరిం‌లు.
- బాచుపల్లిలో 'బేటీ బచావో.. బేటీ పడావో' కార్యక్రమం





**కల్హేర్ , సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):**

సంగారెడ్డి జిల్లాలో ని కల్హ్ మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 'బేటీ బచావో.. బేటీ పడావో' కార్యక్రమంలో భాగంగా బాచుపల్లిలోని మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాల, జూనియర్ కళాశాలలో బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్హేర్ వైద్యాధికారి డాక్టర్ జెబా షహమీన్ మాట్లాడుతూ బాలికలు పోషకాహారం తీసుకోవడంతో పాటు ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఋతుక్రమ పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ విద్యలో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని బాలికలకు సూచించారు.జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఫైనాన్షియల్ స్పెషలిస్ట్ పి. నర్సింలు మాట్లాడుతూ బాలికల హక్కులు, మహిళలు, బాలికల రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిషేధ చట్టం,



సైబర్ నేరాలు, సోషల్ మీడియా వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థినులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామచంద్ర మూర్తి దేవాలయంలో ఘనంగా గణనాథుని పూజలు

**కల్హేర్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):**

గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండల కేంద్రంలోని శ్రీరామచంద్ర మూర్తి దేవాలయంలో ప్రతిష్ఠించిన శ్రీ విఘ్నేశ్వరునికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గణనాథుడిని వివిధ రకాల పూలతో అందంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు, ప్రార్థనలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేస్తున్న భక్తులు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, స్వామివారి ఆశీస్సులు పొందుతున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారుతున్నాయి. ఈ కార్యక్రమంలో గురుస్వామి రఘువీర్, రాజేశ్వర్ గౌడ్, పండరి, ఓం సాయి, చింటూ, అలిగి సత్యనారాయణ తదితర భక్తులు పాల్గొని శ్రీ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# లోధా సామాజిక వర్గం స్థితిగతులపై బీసీ కమిషన్ క్షేత్రస్థాయి విచారణ













**నారాయణఖేడ్, సెప్టెంబర్ 16, ప్రజాజ్యోతి:**

లోధ్, లోధా సామాజిక వర్గం ప్రజల సామాజిక, ఆర్థిక, విద్యా, వృత్తి, జీవన పరిస్థితులను తెలుసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో బుధవారం క్షేత్రస్థాయి విచారణ నిర్వహించారు. సిర్గాపూర్ మండలం కద్పల్ గ్రామంలోని రైతు వేదికతో పాటు నిజాంపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో లోధా సామాజిక వర్గ ప్రజలతో కమిషన్ ప్రతినిధులు సమావేశమై వారి సమస్యలు, స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్, కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, డా. బాలలక్ష్మి, బీసీ సంక్షేమ శాఖ ప్రత్యేక అధికారి సతీష్ కుమార్ తదితరులు విచారణలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ మాట్లాడుతూ.. లోధా సామాజిక వర్గానికి చెందిన ప్రజలను బీసీ జాబితాలో చేర్చాలని కోరుతూ గత కొన్ని సంవత్సరాలుగా కమిషన్‌కు వినతులు అందుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో లోధా సామాజిక వర్గ ప్రజలు రాష్ట్రంలో ఎక్కడెక్కడ నివసిస్తున్నారు, వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులు, సంప్రదాయాలు, వృత్తులు, విద్యా స్థితిగతులు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు చెప్పారు.హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో లోధా సామాజిక వర్గానికి చెందిన ప్రజలు నివసిస్తున్నట్లు తమ పరిశీలనలో వెల్లడైందన్నారు. కొన్ని ప్రాంతాల్లో వారికి బీసీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ అవుతున్నప్పటికీ సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో బీసీ కుల ధ్రువీకరణ పత్రాలు అందడం లేదని కోరుతూ వినతులు అందినట్లు తెలిపారు.స్వాతంత్ర్యం అనంతరం, నిజాం సంస్థానం భారతదేశంలో విలీనమైన తర్వాత లోధా సామాజిక వర్గానికి సంబంధించిన వివరాలు, ఆధారాలను సరైన రీతిలో సమర్పించడంలో లోపాలు ఉన్నాయన్న అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయి విచారణలో భాగంగా లోధా సామాజిక వర్గ ప్రజల కుటుంబ పరిస్థితులు, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, వృత్తులు, జీవన విధానం, పిల్లల విద్య తదితర అంశాలను నమోదు చేసుకుంటున్నామని తెలిపారు. విచారణ అనంతరం సమగ్ర సమాచారాన్ని క్రోడీకరించి ప్రభుత్వానికి, సంబంధిత శాఖలకు నివేదిక సమర్పిస్తామని చెప్పారు.పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం ద్వారా కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవచ్చని సూచించారు. ప్రభుత్వం గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యార్థులకు అనేక అవకాశాలు కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2021 నుంచి ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఈడబ్ల్యూఎస్ కోటాలో 10 శాతం రిజర్వేషన్ అమల్లో ఉందని, అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లోధా సామాజిక వర్గ ప్రజల సమస్యలు, స్థితిగతులను తెలుసుకునేందుకు బీసీ కమిషన్ క్షేత్రస్థాయికి రావడం అభినందనీయమన్నారు. మండల స్థాయిలో రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉంటారని, లోధా సామాజిక వర్గ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి ప్రభుత్వ పథకాల వివరాలను తెలుసుకుని అర్హత మేరకు లబ్ధి పొందాలని సూచించారు.నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలని, పేరెంట్స్ కమిటీ సమావేశాలకు హాజరై పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ప్రతి సోమవారం మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కొత్త పింఛన్లకు అర్హులైన వారు దరఖాస్తులు సమర్పించాలని, ఇందుకోసం సిబ్బంది ఇంటింటికీ వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని తెలిపారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, డీఎస్పీ వెంకట్ రెడ్డి, తహసీల్దార్ కిరణ్, ఎంపీడీవో, సర్పంచ్‌లు, లోధా సామాజిక వర్గ పెద్దలు, ప్రజలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# చిన్ననాటి కలకు.. వైద్య సీటుతో సాకారం

## - సర్పంచ్ కూతురు బంటు ప్రణీతకు ఎంబీబీఎస్ సీటు

## - పట్టుదలతో చదివి లక్ష్యాన్ని చేరుకున్న మాసానిపల్లి విద్యార్థిని



**అందోల్, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):**

చిన్ననాటి నుంచి డాక్టర్ కావాలన్న లక్ష్యం.. ఆ దిశగా నిరంతర శ్రమ.. తండ్రి అందించిన ప్రోత్సాహం.. వెరసి వైద్య విద్యలో అడుగుపెట్టే అవకాశాన్ని సొంతం చేసుకుంది మాసానిపల్లి గ్రామానికి చెందిన బంటు ప్రణీత. ఆందోల్ మండలం మాసానిపల్లి గ్రామ సర్పంచ్ బంటు సత్యనారాయణ కుమార్తె అయిన ప్రణీత ఎంబీబీఎస్ సీటు సాధించి తన కలను సాకారం చేసుకుంది.ఎంబీబీఎస్ 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ నెల 15న జరిగిన రెండో విడత కౌన్సెలింగ్‌లో ప్రణీతకు సీటు లభించింది. వికారాబాద్‌లోని మహావీర్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ చదివే అవకాశం దక్కింది. నీట్ పరీక్షలో 432 ర్యాంకు సాధించి ఈ సీటును పొందింది.

### చిన్ననాటి నుంచే వైద్య విద్యపై ఆసక్తి

ప్రణీత పదో తరగతి వరకు జోగిపేటలోని నియో వివేకానంద పాఠశాలలో, ఇంటర్మీడియట్‌ను బాచుపల్లిలోని శ్రీచైతన్య కళాశాలలో పూర్తి చేసింది. చిన్ననాటి నుంచే డాక్టర్ కావాలన్న కోరికను వ్యక్తం చేసేది. కుటుంబానికి పరిచయమైన పలువురు వైద్యులను స్ఫూర్తిగా తీసుకుని తాను కూడా వైద్య వృత్తిలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తండ్రి బంటు సత్యనారాయణ తెలిపారు.

### కూతురి కలకు తండ్రి అండ

కూతురు లక్ష్యాన్ని గుర్తించిన తండ్రి ఆమెకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తూ చదువులో ముందుకు నడిపించారు. లక్ష్యంపై స్పష్టతతో ప్రణీత కూడా కష్టపడి చదివి నీట్‌లో మంచి ర్యాంకు సాధించింది. రెండో విడత కౌన్సెలింగ్‌లో ఎంబీబీఎస్ సీటు రావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు ఆమెను అభినందించారు.